చిన్న కథ

గ్రహణం విడిచింది!

సాటి మనిషిని ప్రేమించలేని మనం భగవానుని ప్రార్థించటానికి భయపడాలి!

సాటి మనిషిని క్షమించలేని మనం భగవానునిముందు మోకరించి తల వంచడానికి సిగ్గుపడాలి!!

రైలు పెద్దగా కూత పెట్టి దూసుకు పోతోంది బయటవెన్నెల వింతగా బోసిగా వుంది. విశ్రాంతి ఎరుగని బాటసారిలా శుక్ర డంద్రుడు తెల్లని తెలి మబ్బులలో పరుగు లిడుతున్నాడు. నల్లని దుప్పటిపై ఆణిముత్య ములు వెదజల్లినట్లు వినీలాకాశంలో తారలు తెల్లగా మెరిసి పోతున్నాయి. చెట్లుచేమలు యుద్ధంలో ఓడిన సైనికుల్లా వెనుకకు పరు గెడుతున్నాయి. అవసానదశ సమీపించిన వాని ఆళ్లా వెనుకకు దాటిపోతున్న పల్లెలలోని దీపాలు మినుకు మినుకు మంటున్నాయి

రైలు వేగానికి గాలి చెవులు దిబ్బెళ్ళు గట్టేట్టుగా వీస్తోంది. పైపైనే జనం వివిధ భంగిమల్లో నిద్రాదేవి ఒడిలో ఒరిగివున్నారు.

"ఏమైంతయింది బాబూ?"

"ఏన్నెండు!" అప్పటి వరకు బయటి వెన్నెల, నక్షత్రాల అందాన్ని చూస్తున్న రమణ చేతి గడియారం చూచి. బల్ల చివర కూర్చున్న తాతగారికి సైము చెప్పాడు. అప్పటి వరకు అయన మేలుకువగా వున్నట్లు తాను గమనించనేలేదు!

"ఇంకా అరగంట పైచుందన్న మాట"

"అరగంటేమిటి!?"

"నీకు తెలియదా బాబూ! యీ రాత్రి పన్నెండున్నరకు చంద్రగ్రహణంవుంది." తాతగారి మాటల్లో ఏదో ఒక విధమైన భయం ధ్వనించింది.

ఆ మసలాయన మాటలు దిగ్భ్రాంతి కలిగించాయి తనకు. విస్మయంతో కండ్లు పెద్ద వయ్యాయి. శరీరం రోమాంచితమైంది.

ఇది కలగాదుగదా?!.....

కాదు! ..... నిజంగా యిది కలకాదు!!

తిరిగి చేతిగడియారం చూచాడు. 12గం॥ 10 ని॥ అయింది.

"తమరు ఎందాక ప్రయాణం?" ఆశ్చర్యం నుండి క్రమంగా తేరుకుంటూ తాతగార్ని ప్రశ్నించాడు.

"విజయవాడ నాయనా! మా పెద్దమ్మాయికి ప్రసవం సుఖప్రదం గాకపోతే యీ రోజు ఉదయం ఆపరేషన్ చేశారట వెంటనే రావల్సిందిగా టెలిగ్రాం యిచ్చారు. గ్రహణంరోజు - ఆపరేషన్ ఎలావుందో.... ఏమో..." గొంతు ఆందోళనతో పెగల లేదు. చెమ్మగిలిన కండ్లు తుడుచుకున్నాడు ముసలాయన.

తిరిగి బయటికి చూచాడు రమణ. అప్పటి వరకు వర్ణకాంతు లీనుతుండిన నక్షత్రాలు. భగ్నహృదయుని ప్రేమలా ఆకాశంలో ఇంకి పోయాయి. వసుధపై హిమకాంతులు వెద జల్లిన శశికాంతుడు క్రమంగా నల్లబడిపోతు న్నాడు. ప్రకృతిలోనే అదొక భయంకర దృశ్యం.

పులివాతబడిన హరిణం, హంతకుని చేతిలోని వసిపాప, విలుకాని దెబ్బతిన్న కపోతం, అగ్నిహోత్రంలోఎండ్ల పల్లెమొగ్గ వంటి అవస్థ అది.

రాహువు తన భయంకరమైన కోటి నాలుకలు చాచుకొని చంద్రుని నోటితో అడిసిపట్టుమని మింగ ప్రయత్నిస్తున్నాడు.

అదృశ్యాన్ని కన్నార్పకుండా అలానే చూస్తున్న తన మస్తిష్కంలో గతస్మృతులు సుడులు తిరుగసాగాయి.

"బావా! బావా!! ఈ సంవత్సరం నేను మిస్ కాలేజీగా ఎలెక్టయ్యాను అన్ని గేమ్సు లోను ఫస్టు వచ్చాను. ఇవిగో ప్రయిజులు"

అప్పుడే కోశస్థ దశనుండి వెలువడి రంగు రంగుల అందమైన రెక్కలను అల్లల్లార్చుతూ బయటి ప్రపంచంలోకి వచ్చిన శీతాకోక చిలుకలా గాలిలో తేలిపోతూ చెప్పింది రాజేశ్వరి

"అమ్మాయ్! ఏమిటీ? ఏం జరిగింది!?" అప్పుడే మేడ మెట్లు దిగివస్తున్న తల్లికి చెప్పి, అర్థంగాక ప్రశ్నార్థకంగా చూస్తున్న

శ్రీ యస్. దస్తగీర్

అమెకు వివరించింది "మిస్ కాలేజీ" అంటే ఏమిటో.

గౌరీ శంకర శిఖరం విజయవంతంగా అధి రోహించిన పెన్సింగ్‌లా ఆనంద గర్వంతో లక్ష్మమ్మగారు పొంగిపోయారు.

"విన్న గాక ఇంకెవరివి ఎన్నుకుంటారు తల్లీ! రమణా మన రాజీనీ ఏదో కాలేజీగా ఎన్నుకున్నారట. అంతా దాని అదృష్టం. మొదటినుండీ నా తల్లి అదృష్టవంతురాలే!"

"ఏంరాజీ! అదృష్టమంతా నీదేనా? నాకూ భాగం వుందికదూ?"

"ఎవరి అదృష్టం వారిదే నాయనా! అలానే దురదృష్టం కూడాను. మన విచ్చిగారి భాగాలు. పంచకాలంటూ ఏముంటాయి? నాసటి వ్రాతలు మనచేతిలోనా?" నవ్వుతూ తానన్న మాటకు అత్తయ్య నర్మగర్భంగా చెప్పిన మాటల్లోని భావం తానుగ్రహించాడు.

బయట కాడుమోత విని తండ్రిగారితో యీ విషయం చెప్పటానికి పరుగుతీసింది రాజేశ్వరి.

తాను దురదృష్టవంతుడా? ఔను... నిజంగా తను దురదృష్టవంతుడే!

బాల్యంలోనే తల్లి తండ్రిని పోగొట్టుకుని పదిహేనేండ్ల క్రితం అనాథగా మేనమామ ధర్మారావుగారింటికి వచ్చాడు. అప్పటినుండి తల్లి, తండ్రిని మామయ్యలోనే చూస్తూ పెరిగాడు. అప్పటికి రాజీ రెండేండ్ల పిల్ల

"చిన్నప్పుడే అయ్యా. అమ్మను మింగిన అమ్మోరు. శనిగ్రహం మా యింటికి దాపురించింది" యిలాంటివే సాధింపులు, తిట్లు దెబ్బలు కోరని వరాలుగా అత్తయ్యద్వారా తనకు దక్కేవి. కాని మామయ్య యింటికి రాగానే దగ్గరకు తీసి ప్రేమతో తల నిమురు తూంటే అవన్నీ మరచిపోయి వలివేంద్రం లాంటి ఆయన హృదయానికి హత్తుకుపోయే వాడు తను.

మొదట చిన్న చిన్న వ్యాపారాలు చేస్తుం డిన ధర్మారావుగారికి పరిస్థితులు అనుకూలించి పట్టిందిబంగారమైంది. అదృష్టదేవత వరించింది. ఇప్పుడు ఎరువుల వ్యాపారం లక్షలలో సాగుతోంది.

"రమణా! భోజనం చేశావా?" లోపలకు అడుగు పెట్టిన ధర్మారావుగారి మాటలకు ఉలిక్కిపడ్డాడు.

"ఆఁ.....ఆఁ.....యిప్పుడే చేశాను మామయ్యా!"

"వచ్చే శుక్రవారం మన రాజీ పుట్టిన రోజుగదూ!? ఆరోజు ఏర్పాట్లు దగ్గరుండి నువ్వేచూడాలి. ఎక్కడకు వెళ్ళకు" మేడ మెట్లెక్కుతూ గుర్తుచేశారు ధర్మారావుగారు.

శుక్రవారం రానేవచ్చింది. ఏర్పాట్లన్నీ భారీగా జరిగాయి.

రంగురంగుల విద్యుద్దీపాంతో ప్లాస్టిక్ తోరణాలతో రకరకాల అలంకరణలతో ఇల్లంతా మెరిసిపోతూంది. పలహారాలకు వేరుపడ్డ పెద్ద హోటలుకు ఆర్డరిచ్చారు. హాలులో వేర్చిన డైనింగ్ టేబుల్సుపై పలహారాలునిర్దంచేస్తున్నారు వనివాళ్ళు. వచ్చే వారిని రాజీ, తహా రిసివ్ చేసుకుంటున్నారు.

"ఇతను మా మేనల్లుడు వెంకటరమణ బి. ఏ. ఫస్టు వచ్చాడు. మా అమ్మాయి రాజేశ్వరి బి. ఏ. ఫస్టియర్ గజపతిరావుగారికి పరిచయంచేశారు ధర్మారావుగారు.

"నమస్తే!"

తామిద్దరి నమస్కారం అందుకున్న గజ పతిరావుగారు ఫుల్‌షూట్‌లో ప్రక్కనే వున్న అందమైన యువకుని పరిచయం చేశాడు.

"మా అబ్బాయ్ రవికుమార్. ఇంజనీరింగ్ పూర్తి చేశాడు"

"అంతటితోనే ఆగిపోయారేమిటీ!? రమణా! ఇతను మంచి ఆర్టిస్టుహూడాను. ఇతనుగీసిన ఒక చిత్రానికిఆరిండియా అవార్డు ఎగ్జిబిషన్‌లో ఫస్ట్‌ప్రైయిజొచ్చింది." మిగిలింది ధర్మారావుగారు పూర్తిచేశారు.

తా మిద్దరూ నమస్కరించారు.

నవ్వులు, కేరింతలతో రాజీ పుట్టినరోజు పండుగ చాలా అందంగా, ఆనందంగా జరిగి పోయింది.

కానీ ... చంద్రునను కోల్పోయాక కృష్ణ పక్షం అవహించిన చంద్రునిలా, ఆ రోజు నుండే క్రమంగా రాజీ తనకు దూరమవ్వ సాగింది.

క్రమంగా ఉభయకుటుంబాల రాకపోకలతో రాజీ-కుమార్‌ల మధ్య స్నేహలత ప్రేమగా మొగ్గతొడిగి దట్టంగా అల్లుకొసాగింది. కుమార్ దగ్గర చిత్రలేఖనం నేర్చుకునే సాకుతో ప్రతిరోజూ కుమార్‌ను కలుసుకో సాగింది రాజీ.

ఈ మధ్య తనండే ముభావంగా తాను రాకుపై నీటిబొట్టులా అంటీ అంటనట్లు వుంటోంది. మాటలో నిర్లక్ష్యం, చూపులో నిరసన వ్యక్తమౌతున్నాయి. రాజీలో వచ్చిన మార్పు తాను గ్రహించకపోలేదు. అయినా తాను ఏం చేయగలడు?

ఏదో అవ్యక్తమైన బాధ గుండెలు పిండ సాగింది. జగతంతా శూన్యంగా అంధకా రంగా గోచరమౌతూంది. తమ చిన్న నాటిమమతల బొమ్మరిల్లు కుప్పకూలిపాగాయి. హృదయవీణ మూగబోయింది. తన జీవనలత సమూలంగా పెరికివేయబడుతూంది. ఎడారిమధ్య భయంకర తుఫానులో చిక్కు కున్న బాటసారిలావుంది తన పరిస్థితి. అసూయ, కోపం, గరళంలా నరనరాన ప్రవహించ సాగినై.

"రమణా! రమణా!! త్వరగారావాలి మామయ్య ఏదో ఖంగారు పడుతున్నారు. త్వరగారావాలి... త్వరగా..." అత్తయ్య పిలుపు విని భయాందోళనలతో మేడపైకి పరి గెత్తాడు.

అంతే...ఆ భయంకర దృశ్యం చూడ లేకపోయాడు. మామయ్య రెండు చేతులతో గుండె లదుముకొని విలుగాని దెబ్బ తిన్న పావురంలా మంచంపై గిలగిల కొట్టుకుంటు న్నాడు. ముప్పిరిగొన్న భయాందోళనలతో వణుకుతున్న చేతులతో డాక్టర్‌కు ఫోనుచేసి వచ్చేసరికి..... జరగవలసిందంతా జరిగి పోయింది... అంతా అయిపోయింది. అత్తయ్య, రాజీ బావురుమన్నారు.

మామయ్య యికలేదు. మమ్మల్నందరిని విడిచి వెళ్ళిపోయాడు. మామయ్య పోవటంతో దేవుడులేని కోవెలలావుంది యిల్లు. కాలం భారంగా దొర్లసాగింది.

"పిరే మూనావగారు. వీరవెంకటరమణయ్య గారు. కథారచయిత, ఆకలి. చావులు. దరిద్రం, రోగాలు, రొప్పులూ అలగాజనం వీరి కథలకు ముడిసరకు." కుమార్‌కు వ్యంగ్యంగా అపరి చయస్తునిలా పరిచయం చేసి రాజేశ్వరి వగలబడి నవ్వసాగింది. కుమార్‌కూడా కృతి కలిపాడు.

తనకు పుండుపై కారం రాసినట్లయింది. రక్తంరక్తనాళాల్లో లావాలా ప్రవహించింది. కోపంతో కండ్లలో రక్తం గూడుకట్టుకుంది.

అంతే పూనకంలాంటిస్థితిలో తనచేతి దెబ్బతో సోపాకు కరచుకుని నిర్జాంత పోయింది రాజేశ్వరి. కుమార్ బిత్తరపోయి కండ్లప్పగించి చూస్తుండిపోయాడు.

ఛీ...యికలాభంలేదు. ఈ యింటితో తనకు ఋణంతీరిపోయింది.

విసీలాకాశంలో ఎగిరే స్వేచ్ఛావిహం గంలా పొట్టచేతపట్టుకొని ఆ రాత్రికే విశాల విశ్వంలోకి అడుగుపెట్టాడు.

విశాఖపట్నంచేరి ఒక పెద్ద ప్రయివేటు పరంలో ఉద్యోగం కుదిరాడు.

నాలుగేండ్ల క్రితం యింటినుండి బయలు దేరిన నాడు కూడా.....

ఇదే భయంకర చంద్రగ్రహణం!!

"బాబూ! బాబూ!! విజయవాడవచ్చింది."

తాతగారు ఊపుతుడిపి చెప్పటంతో ఉలిక్కిపడి హాండ్‌బ్యాగ్ చేతపట్టుకుని రమణ బండిదిగాడు.

* * * *

"ఇది మయూర నృత్యం" గోడపై అం దంగాఅలంకరించిన ఒక ఆయిల్ పెయింట్‌ను చూపాడు కుమార్.

ఆ అందమైన చిత్రాన్ని తాను కన్నార్ప కుండా చూడసాగింది.

"సంధ్యాసమయానవర్ణనిసరికబయలులో ఆకాశంలో కమ్ముకుంటున్న నల్లని మేఘ మాలికలపైనుండి నీచే మలయ మారుతానికి పరవశించిన మయూరం తన్మయత్వంతో పురి విప్పి నృత్యం చేస్తూంది.....

ఆ పురికరింపులో, పరవశంలో నేత్రవ్వ యం నుండి జాలువారుతున్న తుల్లాశ్రువులను శీకి నేవిస్తోంది. ఏ కారీకకుశలం ఎదుగని దేకి వాటిని నేవించి గుర్తుపెట్టి పొదిగి సంతా నోత్పత్తికి తోడ్పడటం సృష్టిలోనే అద్భుతం సుమా? ప్రాణికోటిలోనే ఎంత పవిత్ర మిథునం!" తన చిత్రంలోని భావాన్ని వివ రీకరించాడు.

"ఇది చూశావా? ఇది గడుసుకోకిల."

"వసంతాగమనంతోకా తృప్తిగానుబసంత రించుకున్న ప్రకృతివడిలో, వగరు మామిడి చివుళ్ళ తిని కలకండ తియ్యదనం వింపు

(మిగతా 5 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలము నోటీసు

నెల్లూరు సౌత్ డివిజన్, శ్రీహరి కోట మరియు నెల్లూరు రేంజీలయొక్క ప్లాంటేషన్లు, ప్లాంటేషన్ సైట్లు యొక్క వేలము. నెల్లూరు సౌత్ డివిజన్, జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేగాని, వారిచేత నియమింపబడిన వారిచేగాని. నెల్లూరు సౌత్ జిల్లా ఫారెస్టు ఆఫీసు నందు 18-12-68 తేదీ, ఉదయము 9 గం॥ లకు జరుపబడును. యీవిట్ల వివరములు. మరియు వేలము నిబంధనలు. నెల్లూరు సౌత్ జిల్లా ఫారెస్టు ఆఫీసరు వద్ద నుండి పొందవచ్చును.

(సం.) ఇ. వేణుగోపాలరావు
జిల్లా ఫారెస్టు ఆఫీసరు
నెల్లూరు సౌత్ డివిజన్

తెలుగులో ఉత్తమ నవలలు

1.	మిత్రుని హృదయం	ఇ. కజకేవిచ్ —	1-80
2.	సైరోష	పేరవనోవ —	1-00
3.	అయిలీక	అలెక్సేయ్ టాల్‌స్టాయ్ —	1-75
4.	తల్లీ - భూదేవి	చింగేజ్ ఐత్ మాతొవ్ —	0-90
5.	బ్రెస్ట్ దుర్గవీరులు	సెర్గేయ్ స్మిర్‌నోవ్ —	0-95
6.	గొర్లకాపరి గాథ	సల్‌దాక్‌టాకా —	0-75
7.	తిమూర్ అకని దళమూ	ఆర్కాదిగైదార్ —	1-30
8.	చుక్‌గెక్ అన్నదమ్ములు	" —	1-50
9.	షోలోహవ్ కథలు	షోలుహవ్ —	1-30
10.	రష్యన్ రచయితలకథానికాసంకలనములు		1-70
11.	బీళ్ళుదున్నేరు	షోలోకోవ్ —	6-00
12.	ప్రేమజ్యోతి	అనువాదం : రెంటాల గోపాలకృష్ణ	4-00
13.	పునరాగమనం	బోరిస్ పోలెవోయ్ —	1-75
14.	పేదరాజ్రతుకులు	ఫైడర్ దోస్తోవస్కీ —	3-00
15.	జీవనసమరం	బోరిస్ పోలెవోయ్ —	4-50
16.	అపరిచిత	గలీనానికొలయేవా —	2-25

పోస్టేజి అదనం : ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్.

ADMA. K

సైటెవిషయం

పెట్టుబడిదారీ శిబిరంలో తికమకలు

ఇటలీ కార్మికుల చారిత్రక పోరాటం

ప్రస్తుత దశాబ్దంలో శాస్త్రీయపరిశోధనలు సాంకేతిక విజయాలు, పారిశ్రామిక రంగం లోనూ, వ్యవసాయ రంగంలోనూ కూడ బృహత్తర ఉత్పత్తి పెంపుదలకు దోహదం చేస్తున్నాయి. దీనికే పెట్టుబడిదారీ ఆర్థిక వేత్తలు "టెక్నలాజికల్ విప్లవం" అని నామకరణం చేశారు. దీని ద్వారా పెట్టుబడిదారీ విధానంలో వి చెడుగు లను చాలవరకు తొలగించవచ్చనీ, ప్రజ లంతా సుఖపడే సంక్షేమ రాజ్యాన్ని - సామాజిక విప్లవంతో నిమిత్తం లేకుండానే స్థాపించవచ్చనే వూహగానాలను కూడా వారు చేస్తూ వచ్చారు.

కాని 1967 లో బ్రిటిష్ పౌండు విలువ పడిపోవడంతోనూ, 68 మార్చి-ఏప్రిల్ నెలల్లో పెట్టుబడిదారీ శిబిరానికి అధిష్టాన దేవతగావున్న అమెరికన్ డాలర్ విలువ నైతం కన్నుడి రరంపలె క్రుంగిపోతుంటే పైన చెప్పిన తీయనికలలను గురించి ఆర్థిక వేత్తలందరికీ సందేహాలు కలిగాయి. ముఖ్యంగా బ్రిటను, అమెరికాల్లో లక్షలాది కార్మికులు నిరుద్యోగులు కావడం, ద్రవ్యోల్బ ణంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి దిగ డాడంవల్ల పెట్టుబడిదారీ ఆర్థిక విధానంలోని దుష్ట సంప్రదాయాలన్నీ కొససాగుతాయని తేటతెల్ల మవుతున్నది.

గుత్త పెట్టుబడికి పరాకాష్ఠ

నూతన టెక్నాలజీని, శాస్త్రీయ పరిశోధన లను అమలుజరపాలంటే, పాత పరిశ్రమలను పునర్నిర్మించడ తప్పదు ఇందుకు పెట్టుబడి మితిలేనంగా అవసరమవుతున్నది. అందువేత చిన్నపారిశ్రామిక సంస్థలు దివాళా తీయడమో బడా పెట్టుబడిదారులు కొనివేయడమో జరుగు తున్నది.

ఉదాహరణకు బ్రిటన్‌లో ఎలెక్ట్రిక్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీలు కలిసిపోయి. గుత్త వ్యాపార సంస్థను ఏర్పరచడానికి మంతనాలు జరుగుతున్నందుకు లేబర్ పార్లమెంటు సభ్యులు అదిష్ట పించారు. కాని ప్రభాని విల్సన్ మాత్రం అలాంటి కేంద్రీకరణ జరిగితేనే తగినంత పెట్టుబడి వుంటుందనీ, టెక్నలాజికల్ మార్పులకు, నూతన పరిశోధనలకు ఆస్కారముంటుందనీ, సమర్థించారు. ఇలా జరుగక పోతే ఇతర దేశాలలో ఆర్థిక పోటీలో బ్రిటిష్ పరిశ్రమ దెబ్బతింటుందన్నారు. అలాగే మోటారు వగైరా ఇతర పరిశ్రమల్లో కూడ విలీనీకరణ, పెట్టుబడి కేంద్రీకరణను బ్రిటిష్ ప్రభాని విల్సన్ ప్రోత్సహించు తున్నారు. సోషలిజం ధ్యేయమని కబుర్లు చెప్పే లేబర్ ప్రధానియే స్వయంగా 'మానోపలీలను' సమర్థించడం అపహాస్యంగా వున్నప్పటికీ, పెట్టుబడిదారీ దేశాలన్నిటి లోనూ ప్రస్తుతమున్న పరిస్థితులను విల్సన్ ప్రతిబింబించుతున్నాడనడంలో మాత్రం సందేహంలేదు.

ఫ్రాన్స్‌లో పెట్టుబడి కేంద్రీకరణ

ఫ్రెంచి పరిశ్రమల్లో లోగడ చిన్న మధ్య రకం ఫ్యాక్టరీలే హెచ్చుగావుండేవి. తొమ్మిది మందికోపు కార్మికులున్న ఫ్యాక్టరీలే 90 శాతం వుండేవి. అందుచేత 1959-68 మధ్య కాలంలో ఫ్రాన్సులో పారిశ్రామికోత్పత్తిలో పెంపుదల 42 శాతం మాత్రమే వుంది. అదే కాలంలో ఉత్పత్తి పెంపుదల ఇటలీలో 77 శాతం, పశ్చిమజర్మనీలో 62 శాతం ఎక్కువ అయింది

ఈ వెనుకబాటు దశనుండి బయటపడ టానికి ఫ్రెంచి పెట్టుబడిదారులు, డిగాల్ ప్రభుత్వ ప్రోత్సాహంతో తీవ్రంగా ప్రయ త్నిస్తున్నారు.

రైన్‌నదికి ఇరువైపులావున్న పెద్ద ఉక్కు కంపెనీలు వెంటెల్సా. సైడిలార్, మోసలేన్ ఏకమై ఉక్కు ఇనుము గుత్తపెట్టుబడి సంస్థను ఏర్పరచుకున్నాయి. థామ్సన్ - బ్రాండిట్ కైరెట్ వగైరా విద్యుత్పరికరాల కంపెనీలు ఏకమై మరో 'మానోపలీ'నిఏర్పర చాయి. ఇలాగే ఇనిక పరిశ్రమలన్నిటిలోనూ, మోటారు, ఇంజనీరింగ్ పరిశ్రమల్లోనూ కెమికల్స్, తాళి తదితర పరిశ్రమల్లోకూడ గుత్తాధిపత్యం ఏర్పడుతున్నది. 1966 లోనే వెయ్యికంపెనీలు యిలా లీనమయ్యాయి గత పదేళ్ళలో జరిగిన విలీనీకరణతో ఇది సమా నంగావుంది.

అంతేకాదు. ప్రభుత్వ రంగంలోవున్న రెనాల్ మోటారు కంపెనీ, ప్రయివేటు కంపెనీగావున్న సీగాట్ మోటార్ పారి శ్రామిక సంస్థకూడ ప్రత్యక్ష లింకులు ఏర్పరచుకుంటున్నాయి. అలాగే ప్రభుత్వ బొగ్గుగనుల సంస్థ, ప్రయివేట్ బొగ్గు కంపెనీలు ముడివేసుకుంటున్నాయి.

మరోవైపున ఫ్రెంచి మోటార్ కంపెనీ సిట్రోయిన్, ఇటాలియన్ మోటార్ కంపెనీ ఫియెట్‌తో లింకులు ఏర్పరచుకుంది. అలాగే పశ్చిమ యూరప్‌లోని ఇతర దేశాల గుత్త కంపెనీలతో ఫ్రెంచి గుత్త కంపెనీలు కూడ ముడివేసుకుంటున్నాయి. సూపర్ సోనిక్ (ధ్వనికంటే వేగంగా నడిచే) జెట్ విమానాల నిర్మాణానికి ఫ్రెంచి-బ్రిటిష్ విమాన కంపెనీలు ఒప్పందం చేసుకున్న విషయం పత్రికా పాఠకులందరూ ఎరిగిన విషయమే!

ఇదిలావుండగా అమెరికా పెట్టుబడి కూడ ఫ్రెంచి పరిశ్రమల్లో విశేష ప్రాముఖ్యత సంపాదించింది. 1000 పెద్ద పరిశ్రమల్లో 50 సంస్థలు అమెరికా కంట్రోల్లో వున్నాయి. డిగాల్ ప్రభుత్వం ప్రోత్సహించుతున్న ప్రస్తుత "మోనోపలీ సంస్థలను" అమెరికాతోపాటు విదేశీపెట్టుబడి తట్టుకోవాలనే లక్ష్యం కూడ లేకపోలేదు. జతే ప్రాంతం విలువను తగ్గించాలని పశ్చిమ యూరపు దేశాలు. ముఖ్యంగా పశ్చిమజర్మనీ, అమెరికాలు ఒత్తిడి చేసినపుడు, ఫ్రెంచి గుత్త వ్యాపారులు వారికి తాళం వేశారు. డిగాల్‌ను ఒప్పించడానికి ప్రయత్నించి విఫల మయ్యారు. సామ్రాజ్య వాదుల మధ్య సాగుతున్న అంతర్గత పోరాటంలో ఫ్రెంచి జాతీయ వ్రతిష్టను కాపాడాలనే పెనుగు లాటలో డిగాల్ తాత్కాలికంగా నిలబడ గలిగాడు.

అయితే ఈభారాన్నిజనసామాన్యంపైనెట్ టాడానికి ఫ్రెంచి గుత్తపెట్టుబడిదారులు, డిగాల్ ప్రభుత్వం మరుక్షణంనుంచి ప్రయ త్నించుతున్నారు. తత్కారణంగానే ఫ్రెంచి కార్మికులు తమ వేతనాల పెంపుదలకు పోరా టాలకు సమాయత్తమౌతున్నారు. ఏప్రిల్ నెలల్లో జరిగిన బ్రహ్మాండమైన సమ్మెల వంటివి త్వరలోనే సంభవం కావచ్చు.

ఇటలీ కార్మిక సమ్మెలు

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బాగా వినియోగించుకొని అధునిక పరిశ్రమల నిర్మాణంలో ముందంజ వేసిన దేశాలలో జపాన్, ఇటలీలు ముఖ్యమైనవి. పెట్టుబడిదారీ ఆర్థిక వేత్తలు వీటిని ఉదాహరణగా చూపి టెక్న లాజికల్ విప్లవానికి పెట్టుబడిదారీ పరిధిలోనే వున్న అవకాశాలను గురించి గొరంతలు కొండంతలు చేసి కీర్తించుతున్నారు. కాని అబద్ధాలు అపుడే బయటపడిపోతున్నది.

అమెరికాలో ద్రవ్యోల్బణం పర్యవ సి, ప్రజలలో తీవ్రఅసంతృప్తి చెలరేగుతున్నది. వీటిని దృష్టిలో వుంచుకుని నూతన అధ్య క్షుడు నిక్సన్ రక్షణ సుంకాలను హెచ్చిం చితే అమెరికాకు వెళ్ళేంజపాన్ ఎగుమతులు పడిపోతాయని జపాన్ ప్రభుత్వం, గుత్త పెట్టుబడిదారులు గాభరాపడుతున్నారు. ఇంత వరకూ మాటు వూపులు అరు కాయలుగా వున్న తమలాభాలు దెబ్బతింటాయనీ, నిరు ద్యోగ సమస్య తీవ్రరూపం ధరించుకుండనీ జపాన్ ఆర్థిక వేత్తలు వాపోతున్నారు.

ఇటలీ చేంతో పెట్టుబడిదారీ "బూం పీరియడ్" (ఉవ్వదశ) అంతమైన లక్షణాలు మరింత స్పష్టంగా కన్పించుతున్నాయి. నవంబరు 14 తేదీన ఒక కోటి ఇరవై లక్షల కార్మికులు తమ వేతనాలను పెంచవలసిందిగా కోరుతూ 24 గంటలు జనరల్ సమ్మెచేశారు. ఇటలీ చరిత్రలో కనీవిని ఎరుగనంత పెట్టుబడిదారులు గాభరాపడుతున్నారు. ఇంత వరకూ మాటు వూపులు అరు కాయలుగా వున్న తమలాభాలు దెబ్బతింటాయనీ, నిరు ద్యోగ సమస్య తీవ్రరూపం ధరించుకుండనీ జపాన్ ఆర్థిక వేత్తలు వాపోతున్నారు.

ఇటలీ చేంతో పెట్టుబడిదారీ "బూం పీరియడ్" (ఉవ్వదశ) అంతమైన లక్షణాలు మరింత స్పష్టంగా కన్పించుతున్నాయి. నవంబరు 14 తేదీన ఒక కోటి ఇరవై లక్షల కార్మికులు తమ వేతనాలను పెంచవలసిందిగా కోరుతూ 24 గంటలు జనరల్ సమ్మెచేశారు. ఇటలీ చరిత్రలో కనీవిని ఎరుగనంత పెద్ద కార్మిక ప్రదర్శనగా నవంబరు 14 తేదీ సమ్మెను సర్వత్రా పరిగ ణించుతున్నారు.

ఇటలీ కార్మిక వర్గంలో 14 ఏళ్లుగా చీలిక లున్నాయి. కమ్యూనిస్టుల తీవ్రవాద పోషిస్టు అధ్యర్యంలోవున్న జనరల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ లేబరు అనే కార్మిక సంఘానికి హెచ్చుమంది కలుపబడివుంది. క్రిస్టియన్ డిమా క్రేటిక్ పార్టీ నలుకుబడిలో మరో కార్మిక సంఘం. సోషల్ డిమ్యాక్రెటిక్ లేదా మితవాద సోషలిస్టుల నలుకుబడివున్న కార్మిక సంఘం కూడ వున్నాయి. 14 సంవత్సరాల చీలిక అనంతరం ఈసారి మూడు ప్రధాన కార్మిక సంస్థలూ ఐక్యంగా జనరల్ సమ్మెలో పాల్గొన్నాయి. 24 గంటలూ అన్ని ఫ్యాక్టరీలు, రవాణా సౌకర్యాలు స్థగితలా బంది అయ్యాయి. జాతీయ జీవన మంతా స్థంభించి పోయింది. క్రిస్టియన్ డిమ్యాక్రేట్లు. మితవాద సోషలిస్టుల మిశ్రమ ప్రభుత్వం ఎన్ని తంటాలు పడినా కార్మిక వర్గంలో చీలిక తేలేక పోయారు.

చారిత్రిక పోరాటం

ఇటలీలో 30-40 ఏళ్ల కండలు కరిగించి పనిచేసిన అనంతరం కార్మికులు రిటైర్ అవు తారు. వారికి సగటు జీతం 80 వేలు వుండగా పింఛను సుమారు 18 వేలు మాత్రమే వుంటుంది. రిటైర్ అయ్యే సమయానికి వున్న వేతనంలో 60 శాతం పింఛను ఇవ్వా లని డిమాండ్‌చేస్తూ మూడు కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి.

ప్రభుత్వం తప్పనిసరై రాజీ సంప్రదిం పులు జరిపింది. ప్రభుత్వ ప్రతిపాదనలు సంతృప్తికరంగా లేనందున రాజీ కుదర లేదు. ఐనప్పటికీ కాథలిక్. సోషలిస్టు నాయ కులను ప్రభుత్వం లొంగదీసుకుంది. కాని యావత్తు కార్మికవర్గం ఒకేతాటిపై నిలబడి, దేశవ్యాపితంగా బ్రహ్మాండమైన సార్వత్రిక సమ్మెను విజయోపేతంగా జరిపారు.

ఇతర పోరాటాలు

ఇటలీ మోటారు పరిశ్రమలోకల్లా గొప్ప దైన ఫియట్ ఫ్యాక్టరీలో మొత్తం ఒక లక్ష యాభై వేల కార్మికులు పని చేస్తుంటారు. ఈ పరిశ్రమ వివిధ ఫ్యాక్టరీలలో కార్మికులు పోరాడి, యాజమాన్యంనుండి అనేక సడ పాయాలను గుంజుకున్నారు. క్రిస్టియన్ డిమ్యాక్రేటిక్ ప్రాబల్యమున్న తాళివరిశ్రమలో సైతం కార్మికులు పోరాటాలు జరిపారు. పోలీసులను యజమానులు పుసిగొల్పితే అసమ్మతి పూర్తిగింపులో ఎడుర్కొని, మిల్లు సంస్థాపకుని శిలావిగ్రహాన్ని కూల్చారు. ప్రతీకారంగా యజ మాని ఫ్యాక్టరీని మూసివేస్తే, యావత్తునగర ప్రజలంతా ఫ్యాక్టరీని పట్టుపట్టారు. యజ మానులు కార్మికుల న్యాయమైన కోర్కెలను అమోదించక తప్పలేదు.

ఈ విధంగా ఈ సంవత్సరంలో ఇటాలి యన్ కార్మికులు వేతనాల కాంట్రాక్టుల కొరకు జరిగే పోరాటాలుగాక, అదనంగా 800 ప్రత్యేక పోరాటాలద్వారా యజమానుల నుండి అదనపు సౌకర్యాలను గుంజు తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగేకొలదీ ఈ పోరాటాల ఉధృతి పెరుగుతూనే వుంటుంది. డిసెంబరు 5తేదీన రోమ్ నగరంలోనూ చుట్టూ రాష్ట్రాలలోనూ 15 లక్షల మందికార్మికులు ఒకరోజుసమ్మెను దిగ్విజయం జరిపారని ఈరోజు పత్రికలలో వార్త లొచ్చాయి.

రాజకీయ ప్రతిష్టంభన

ఇటలీ కార్మికులు జరుపుతున్న ఐక్య పోరాటాల ఫలితంగా పాలకవర్గంలో ప్రతి ష్టంభన ఏర్పడింది. క్రిస్టియన్ డిమ్యాక్రేటిక్ సోషలిస్టు మిశ్రమ ప్రభుత్వం నవంబరు జనరల్ సమ్మె అనంతరం రాజీనామా యిచ్చింది. నేటికీ కొత్త ప్రభుత్వం ఏర్పడ లేదు. అధ్యక్ష పాలనే సాగుతున్నది.

పెట్టుబడిదారీ ఆర్థిక వేత్తలు కలలుగన్న "టెక్నలాజికల్ రివల్యూషన్" సృష్టించే, 'సంక్షేమ రాజ్యం' పరిమితులు, భ్రమలు ఏమిటో ఇటాలియన్ కార్మిక వర్గం నిరూ పించింది. గుత్త పెట్టుబడిదారీ విధానం జలిసేకొలదీ కార్మికుల పోరాటపటిమ పెరుగుతుందేగానీ తరగదని ఇటలీ కార్మికుల ఐక్యపోరాటాలు నిరూపించాయి.

పారిస్ సంప్రదింపులు

అమెరికా, దక్షి

విశాలాంధ్ర సాహితీ వేదిక

కవితా హృదయం

మంచి శిల్పం వున్నంత మాత్రాన మంచి కవిత్వం వ్రాయలేరు. దానికి స్వభావ సిద్ధమైన ప్రతిభ, రామ్యుయిటీ కావాలి.

కళాకారుడికి శిల్పం వుండాలి. సామర్థ్యం వుండాలి. తన పనికి సంబంధించిన నెప్పు కావాలి. తన అంతరంగంలో ఏవో జ్వాలలు బయలుదేరాలి. బయటపడేందుకు మార్గం వెతుక్కుంటూ, బద్దలయి బయటపడాలి. దాంట్లో జీవిత రేఖలు కనబడాలి. అప్పుడే అతడు వ్రాసిన పంక్తులకు కవిత్వ లక్షణం కనబడుతుంది.

అయితే అది సమస్యలో ఒక భాగం - అదైనా ఉపరితల స్పర్శ - మాత్రమే. అంతర్ సర్వభాగం వేరు. భూమిపై పుట్టిన మొట్టమొదటి కవిని గురించిన పిట్టకథ చెప్తే దానికి అర్థం చేసుకోనేందుకు తోడ్పడుతుంది. "బీతోవెన్ మానవుడు తన గుహలో నెగడి ప్రక్కన కూర్చుని ఎముక నొకదానిని వడి పట్టి నమలుతున్నాడు. అంతకు భార్యా బాలా దయనీయంగా, ఆకలితో వీకట్లో మూలగా కూర్చుని ఆకలి పెనులు తమలో తుంటూంది హరాత్తుగా, ఇన్నివేల సంవత్సరాల అనంతరం ఆ బీతోవెన్రోనుకుడికి దురదృష్టవంతులైన తన భార్య మీద జాలి కలిగింది. అయితే తన దాన ఏమిటో అతనికే అర్థం కాలేదు అమెకు తన చేతిలోని ఎముకనివ్వడం ఇష్టంలేదు. దాంట్లో బలమూలుగు గూర్చి తలచుకుంటే ఎరవశత్వం కలుగుతూంది. తన చేతిలో ఎముకతో దాని నెత్తిమీద ఒక్కటి పెట్టాలనిపిస్తూంది కూడా. కాని, నోట్లో పెన్నుమధ్య కరచి పట్టుకొన్న ఆ ఎముకని లాగి మూలగుతూనే ఆమె దంతుకు పనిచేయదు అదీ మొదటి కవి పుట్టిన తీరు.

శిల్పం....

స్వజాతివారి యెడ మానవుడికి మొట్టదయ ఏర్పడినప్పుడే మొదటికవి పుట్టాడు మాటలు. లయ, ప్రాస, యితర సాధనాలూ మానవునిలో భావోద్వేగాల్ని సృష్టించి, కవితా లత పెరగడానికై అద్భుత వీతానం అరోపణ చేస్తాయి. మంచికీ చెడ్డకూ, విజ్ఞానమూ - అజ్ఞానమూకూ మధ్య నిరంతరాయంగా జరిగే పోరాటంలో క్రియాశీలంగా పాల్గొంటూ, మానవజాతి సుఖ దుఃఖాల అనుభూతి పొందుతున్నప్పుడే కవికి కవితా బీజం లభిస్తుంది ప్రేమాసూయాలు కవితా మూలికలోని పుష్పాలు. దీని నంతనూ 'కవిత్వం' అనడం న్యాయం గాని 'శిల్ప' మనేదో, మరో మాటో దానిని నిరీకరించ లేదు

జూతీ యత

కవి రచనకు ఉపక్రమించినప్పుడు ముందు తన జాతిని గురించి ఆలోచించుకోడు. అది తనంతట తానే వ్యక్తమవుతుంది

నాటి పాశ్చాత్య, పాశ్చాత్య మహాకవులెవరిన్నా ఇష్టమే. ఉత్తమ రచనలూ సమానంగానే అనందింపగలను. తూర్పునవున్నా, పడమటనున్నా ఎవరయినా అ - శీలనుకుంటా ఈ మన యుగం మనిషందరినీ కలుపుతూంది.

జీవితం అర్థం ఏమిటో కవి తెలుసుకొనేందుకు పూనుకొన్నప్పుడు మిగిలి ఏమాన జారిపుంది తనజాతిని పేరుపెట్టుకొని అలా నిండు డాన్లస్కీనిగాని, టాల్స్టాయిగాని తీసుకోండి రష్యాయేకాదు. యావత్తు మానవజాతి వారినిమానీ గర్వపడుతుంది.

కిప్లింగ్ జాతీయుడు చింపిన్ బిత్తలోవ్ యూకెనియన్ కవి మిల్టన్ వాల్ట్ విట్మన్లు నిసలుమన జాతీయకవులు. కాని, అన్నిచోట్లా వారిపనలు దమపుకున్నారేం? కార్ల్మార్క్ పాఠకుడుగాని, రష్యను పాఠకుడే గాని, మరేజాతికిచెందిన పాఠకుడేఅయినా ఆ కవుల ప్రవానపాత్రలతో తాదాత్మ్యం పొందగల్గుతున్నారు. ఆ రచయితల నేర్పు ప్రజ్ఞా అక్కడేవుంది.

రూపం ఎన్నిక

ఇంక రూపం విషయంలో. కవి యాంత్రికంగా తన రూపాన్ని ఎన్నుకోడు. ఆరోపణ ఎరిపక్వం అయేసరికి సహజంగా ప్రకటనాన గుణమైన రూపం దానికదే వచ్చేస్తుంది. రూపం అనేది ఒక నూయిలాంటిది. వస్తు భూమైన రూపం పీల్లలేని నుయ్యిలాంటిది ఎండిపోయిన నుయ్యి ప్రాణాధారం ఇవ్వలేదు. రచయిత తరచుగా పాఠకుడు పడిపోయి పైకితేలకపోయే అగాధం గొయ్యిలోనూ అవుతుందిగానీ.

ఆలోచన పరిపక్వం కావడం క్రమంగా జరుగుతుంది. అది కవి హృదయంలో చిరకాలం అణగివుంటుంది వియత్నాం పుటనల జ్ఞాపకాలనుంచిన ఖండిక నా హృదయంలో 20 ఏళ్ళు పైగా ఒదిగివుండిపోయింది. దానితోనే దాని యాసంకూడా పరిపక్వం అయింది, వ్రాతికి కూర్చుండే సరికి దానంతటదే దొర్లివచ్చింది.

ఏన్నెండేని చరణాలున్న నా గేయాలు అసంపూర్ణంగావున్న నానెట్లలా అనిపిస్తుంటాయి ఎన్నాలుగు చరణాలు చూస్తే అల్ప ఇన్నెమిటనే ఎప్పుడూ అనిపిస్తూంటేది. నా భావాల్ని ఎన్నెండు ఏరణాలలో చాలా వక్రంగా చెప్పెయ్యగలను. అల్లాంటిగేయాలు పదిపంద వ్రాశా. అవే జీవితమూ-సమాంతరంగా వెలువడ్డాయి ప్రాచ్య కవిత సూత్రప్రాయంగా వుంటుంది. అల్పాక్షరం, అసంబద్ధంగా జీవితాన్ని చూపాలి, వస్తువునుబట్టి, భవిష్యత్తులో నేను ఇతరేతర రూపాల్ని చేపట్టవచ్చు.

నా ప్రతి పద్యానికీ ఏదో ఒక ఘటన మూలాధారం. దానిని గురించి వ్రాసేటప్పుడు, దానిని నా ధోరణిలోంచి గమనిస్తా. దానినో పద్దతిలో పెట్టి, దాని ప్రతుకునది ప్రతికగలిగేటట్లు రూపొందిస్తా. దాని ప్రతుకు పాఠకుడు తన జీవిత బిందాన్ని చూసుకొని ఉత్తేజితుడవుతాడు

పల్లెటి పదాలు

పల్లె పదాలతో నాకుగల బాంధవ్యం చాల వవిత్రం. నా గురువులూ, మిత్రులూ అంతా కవిత్వం పల్లె పదాలతోనే ప్రారంభమవుతుందంటాడు. గెర్రీ వ్రాసిన 'పాస్టు' సుంచి. బ్లేక్ కవిత్వం వరకూ మహా మహా రచనలన్నింటికీ మూలం ఎల్లె పదాలే మానవజాతి యొక్క, శతాబ్దాల తరబడి కళాత్మక అనుభవాల ఉద్దరూపం సంకలనలే పల్లె పదాలు. విద్యావంతుడు ప్రతి ఒక్కరికీ అది ఒరవడి లాంటిది. దానిని నిర్లక్ష్యం చేసేమానికి కవిత్వం అర్థం కాలేదన్నమాట మా నుట్టుకి నేను పల్లె పదాలకి ఎంతో రుణపడి వున్నాను అద్భుత పక్షిగానం. సూర్యనముడు, ఇంగారు హృదయం. పార్-నెరెల్ మొదలయిన నా పద్యాలు జానపద గాథలమీద ఆధారపడినవే.

సాహిత్యమూ - జీవితమూ

సాహిత్యం లక్ష్యం జీవితాన్ని చిత్రించడమేకాదు. దానిలో ప్రధాన పాత్ర వహించడంకూడా ముఖ్యమే. అది అనుకూల ప్రతికూల దృక్కోణాలను విశదపరచాలి, నిర్ణయాలు తేల్చాలి. అవసరపడితే తీర్పులు చెప్పాలి. సాహిత్యం జీవితంలోనే ప్రారంభమవుతుంది, కాని. భవిష్యత్తులోకి పారచూడటంద్వారా జీవితాన్ని దిగతొక్కి ముందుకు పోగలుగుతుంది. వర్తమానాన్ని చూడగలశక్తి. భవిష్యత్తులోకి పారచూడగల శక్తి, తన ఎరిశీలనలను సమకాలీనులకు అందజేయగల శక్తి రచయితలో ఎంత వుందో దానినిపట్టి సాహిత్యంయొక్క సమగ్రత ఆధారపడి వుంటుంది.

నా ఇటీవలి రచనకు "నేను మీ సమకాలికుడిని" అని పేరు పెట్టా ఏమంటే ఒక విధంగా మన అందరిసమస్యా ఒకటే-నేను 1122లో పుట్టవచ్చు మరొకరు 1035-40లలో పుట్టవచ్చు. మరొకరు మరో సంవత్సరంలో పుట్టవచ్చు. ఈనాటి నిర్దిష్ట లక్షణాలు పట్టి మన వయస్సు నిర్ణయం అవుతూంటుంది ఎనవచ్చు. అయితే అందరూ యీవిషయాన్ని అర్థం చేసుకోరు. కాని అర్థం చేసుకోవాలి ఏమంటే అందరి విషయమైనా దాదాపు ప్రతి ఒక్కరిదీనా వుంది. ముఖ్యంగా కవులు. రచయితలూ విషయంలో ఇది మరీను.

జీవితం సాహిత్యాన్ని సృష్టిస్తుంది. ఆ సాహిత్యం జీవితాన్ని. మానవుణ్ణి పునరుజ్జీవపరుస్తుంది సౌందర్యాన్ని ఆరాధించడం. మంచి చెడ్డల్ని ఏర్పరించడం మనకు నేర్పుతుంది పుష్కిన్ వ్రాసిన "నేను మరచిపోలేని అద్భుత క్షణాలు" నాకు మొట్టమొదటిసారి మానవత గురించీ. సౌందర్యం గురించీ, ప్రేమగురించీ పాఠాలు నేర్పింది. అంటే మన జీవితంలో సాహిత్యం స్థానం ఏమిటో తెలియ చెప్పినట్లు అవుతుంది

గ్రహణం విడిచింది

(4 వ పేజీ తరువాయి)

కున్న గళమెత్తి కూహూరావములతో పాడి ఆడి సర్వస్వమూల సరిశింయులు చవిమాచిన కోకిల తన గుడ్లను కాకి గూటిలో పెట్టి పారిపోతోంది మోసపోయిన కాకి తన గుడ్లేనని పొదుగుతూంది."

"చూశావా? పై చిత్రానికి దీనికి ఎంత భావ వైరుధ్యముందో! ఒకటి నిస్వార్థ మాతృత్వానికి దర్పణమైతే-మరొకటి బాధ్యతల నుండి పలాయనానికి ప్రతీక."

"ఇది వృశ్చిక సంతానం"

"సకల ప్రాణికోటివలె లేలకూడ మాతృ బాధ్యత నెరవేర్చు కుంటుంది. కాని చాలా దయనీయమైన బాధాకరమైన త్యాగం చేస్తుంది. తన గర్భం విచ్చుకు బయటికి వచ్చే సంతానుచూసే అదృష్టం దాని కెప్పుడూ వుండదుగదా!"

"ఇది శీతాకోక చిలుక"

"సృష్టిలో తానే చాలా కురూపిని. అసహ్యకరమైన తన రూపాన్ని ఎవరూ చూడలేరని బాధతో, వ్యధతో గూడుకట్టుకున్న గొంగళి పురుగు...కోశస్థ దశనుండి బయటపడి రంగురంగుల తన అందమైన రెక్కల వన్నెచిన్నెలు చూచుకుంటూ పరవశంగా, ఆనందంగా ఎగురుతున్నది."

ఆశ్చర్యం, తన్మయంతో ఒక్కొక్క చిత్రాన్నీ చూడసాగింది.

అహా!...ఎంతటి రూపకల్పన, భావన, వ్యక్తన, సందేశం వ్యక్తమౌతున్నాయా చిత్రాల్లో!

"రాజేశ్వరీ! ఏమి టాలోచిస్తున్నావ్?"

కుమార్ ప్రశ్నతో కళాభగ్నత్తను ఆస్వాదిస్తున్న తన కండ్లు అతనివైపు మరలి సిగ్గుతో క్రిందికి వాలాయి

ఆనాడాదివారం. ఇసుకలో కూర్చుని ఒక దాని తర్వాత ఒకటిగా వస్తున్న కృష్ణతరంగాలను నిశ్చలంగా చూస్తున్నది తను. వెన్నెల తెల్లనిమబ్బులా చుట్టూ పరచుకుంది. తన మనసులో ఎదోదిగులూ, ఆవేదన దోబూచులాడుతున్నాయ్. రేపు కుమార్ విలాయ్ వెళ్ళిపోతాడు. అతనికక్కడ ఉద్యోగమొచ్చింది.

"రాజేశ్వరీ! ఏమిటి దిగులుగావున్నావ్? రేపునేను వెళ్ళిపోలానా? అనుమానాలనంతరం శెలవు పెట్టి తిరిగివస్తాగా! మా నాన్నగారికి కూడ మన పెండ్లి యిష్టమే

నేను రాగానే పెండ్లి చేసుకుందాం. చూడు... మన ప్రేమ పవిత్రమైనది. మనల్ని ఎవరూ విడదీయలేరు. అన్కాలీ - సలీమ్. లైలా-మజ్నూ. ముంతాజ్-షాజహాన్. క్లియోపాట్రా-అంటోనిమోలలా. తండ్రుల-వంశాల మన ప్రేమ వర్ధిల్లుతుంది" హృదయానికి హత్తుకుపోయిన తనను బుజ్జగిస్తూ ముంగురులు సవరించాడు.

కుమార్ విలాయ్ వెళ్ళిపోయాడు

ఎప్పటివలె భానోదయం - సంధ్యాగమనంతో అదు మా నాలు ఆదుయగా లుగా భారంగా దొర్లాయి కాని...ఈ రోజు విధి తన జీవితంపై క్రూరమైన తీర్పు యిచ్చింది. ఆ ఏడు విజయవాడలో ఎన్నడూ లేనంతగా ఎండలు విపరీతంగా చెరిగాయి ఎండల వేడికి పట్టణంలో మహాబ్రాంతి నిలయాలు చవిచూచేసింది. అనేక మంది ముందర యాసాలపై తన శాశ్వత ఛాయల్ని ప్రసరించి స్మృతియాపుల్ని చేసింది కొంత మంది ఆ తల్లి క్రోధానికి ఆహుతై పోయారు. తమా మైశూచి పడింది.

తన స్వరూపమే మారిపోయింది. పాలరాతి విగ్రహంవంటి తెల్లని తన శరీరాన్ని మశూచి మచ్చలతో నల్లని మురుగు ఆవరించింది. విధి దురదృష్టమనే ఉరితో చందమామవంటి తన ముఖాన్ని గొట్టు పెట్టి తనముఖమే తనకు అసహ్యం కలిగేలా చేసింది రవ్వల్లా ప్రకాశించే తన కండ్లలో ఒక కన్ను శాశ్వతంగా చీకటి వింపుకుంది.

"హే భగవాన్! ఏమిటీ రూపం? ఎందుకీ శాపం?" పూజామందిరంలో నిశ్శబ్దంగా... గంభీరంగా వేణూనాదం చేస్తూన్న వంశీమోహనుని పాదాలవారి గుండెలపినేలా విలపించింది.

తన శరీరంపైనుండి అందం అనే తెర తొలగిపోయింది -

తన కండ్లనుండి అహం అదృశ్యమైంది. బనూర్ బిలాయ్‌నుండి వచ్చిన సంగతి తెలిసివెళ్ళి కల్యాణంకుంది. మొదట తన రూపం చూచి నిర్ఘాంతపోయాడు. తను మాట్లాడించినా అయిష్టంగా ముఖావంగా ఏమీ ఎరుగని అపరిపక్వ స్త్రీలా మసిలాడు. అతని ధోరణి గమనించి జాతో పేరో, లేల్చుకుంది.

"రాజేశ్వరీ! మన ప్రేమ భగవంతునికి కూడా యిష్టం లేదేమో? కాకపోతే నీ బతుకుపై యీ భయంకర తీర్పేమిటి చెప్పు? ప్రస్తుతం నా మనస్సేమీ బాగోలేదు. ఇప్పుడే ఏమీ చెప్పలేను. క్షమించు."

కుమార్ మాటలతో తన హృదయంలో అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి కాళ్ళకింది భూమి తేలిపోతున్నట్లనిపించింది. కండ్ల ముందు అంధకారం ఆవరించింది. తను మోసపోయింది ... బాగు ఘోరంగా మోసపోయింది.

చిన్ననాటినుండి తనపై మమత పెంచుకున్న బావను తిరస్కరించింది. మేడినుండు వంటి ఇతని బాహ్యరూపాన్నిచూచి దగా పడింది అతని బానపొడిన ఆరోహర్మ్యాలు నిర్మించుకుంది. అతని కళాసృష్టికి నివాసలర్పించింది. అతని వన్నెల కుంచెతో తన జీవితాన్నికూడ తీర్చి దిద్దుకొని భ్రమపడింది. కాని పైపై మెరుగులు చూచి ఆరాధించే వట్టి సౌందర్యోపాసకుడుగా గ్రహింపలేక పోయింది. జాతరత్నాన్ని జారవిడిచి, తళతళమెరిసే నకిలీరత్నానికి ఆశపడింది.

ఇప్పుడు బావ ఎక్కడున్నాడో...ఏమో తనెంత వాపిష్టిరాలు...తనను భగవంతుడు కూడ క్షమించడు. నీటిబుడగలాంటి యీ సౌందర్యం శాశ్వతమనుకుంది. బాగు! తన పాపపలానికి దేముడిచ్చిన శిక్షే యిది.

కాలగ్రస్తమైన గ్రహణ చంద్రునిలా వుంది తన జీవితం.

"రాజా! గ్రహణం విడవలేదా?" అప్పటికే ఒక గాఢనిద్రతీసి. మంచంపై కూర్చొని తదేకంగా గ్రహణచంద్రుని చూస్తున్న అమ్మాయిని ప్రశ్నించాడు లక్ష్మమ్మగారు

"గ్రహణం యింకా విడవలేదమ్మా!"

బావ. ఎప్పుడ్లాగానే కంట్లనుండి అశ్రువులు ధారగా జారినై అశ్రువులుకావవి రక్తాశ్రువులు.

* * *

విజయవాడ బ్రాంచిలో ఆఫీసుపని పూర్తి చేసుకుని బయటపడేసరికి రాత్రి 9 గంటలయింది. నిన్న బజారులో వెంకన్న తాత కలిసి యింటి పరిస్థితంతా పూసగుచ్చినట్లు చెప్పాడు. మనస్సు ఇంటివైపు లాగుతోంది.

పాపం! రాజీ బ్రతుకు అడవిగాచిన వెన్నెలైంది. ఒక విశ్వాసానికొచ్చి రిక్షా ఎక్కి పోనివ్వమన్నాడు రమణ.

నీలాకాశాన బాల చంద్రుడు వెన్నెలల్లు కురిపిస్తున్నాడు. తెల్లని వెండితారకలు తళతళ మెరుస్తున్నాయి.

మేడపై హాలులో నిల్చుని ప్రకాశవంతంగా వరుగులిడుతున్న చంద్రుని తదేకంగా చూస్తోంది రాజీ. నిన్నటిరోజున గ్రహణం పట్టిన చంద్రుడు, గ్రహణంవిడవగానే మేఘాలలో పూబంతులాడుతున్నాడు. అలాగే తన బ్రతుకు కూడ శుభంపూచి పర్ణటిజల్లు కురిసే రోజెప్పుడు వస్తుందో? ఒక గాఢ నిట్టూర్పు విడిచింది.

"రాజీ! రాజీ!!"

వెనుదిరిగి చూచిన రాజేశ్వరి నిర్ఘాంతపోయింది

బావ ..! నిజంగా బావ వచ్చాడు! కాదు గదా!!

ఎక్కిళ్ళావేశం, దుఃఖం, ఆనందం హృదయంలో ఉప్పెత్తు తెరటాలుగా పొంగాయి అధరాలు వణికాయి.

"బావా! నన్ను క్షమించవూ?" జాలిలతలు పాదాలు చుట్టివేసిన రాజీని లేవనెత్తి హృదయానికి హత్తుకున్నాడు రమణ.

"రాజీ! గ్రహణం పిడిచింది" అంటూ ఎరుగులిడుతున్న చంద్రుని చూపి అన్నాడు.

"బాగు బావా! గ్రహణం యిప్పుడే విడిచింది."

అప్పుడే అక్కడకు వచ్చిన లక్ష్మమ్మగారు ఆనందంతో చెమ్మగిలిన కండ్లు తుడుచుకుంటూ ప్రక్కకు తప్పుకున్నారు.

స్వీకారం

ఆకాశరాజు కథలు
రచన: సి. కనకాంబరరాజు
వెల: సాధారణ రు. 2.50
మేలుజాతి రు. 3.50

* * *

పాపం రెండురెళ్లు ఆరు
(శ్రీ పాత్రలులేని నాటికలు)
రచన: శ్రీ గొల్లపూడి మారుతీరావు
పై రెండు ప్రచురణలు
అరుణ పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

* * *

కమ్యూనిస్టు ప్రణాళిక
కార్ల్‌మార్క్సు - ఫ్రెడరిక్ ఏంగిల్స్
అనువాదం: రావమల్లు రామచంద్రారెడ్డి
వెల: మూడు రూపాయలు
ప్రచురణ: రా. రా., 1/514 గాంధీనగర్ కడప.

* * *

పొట్టకోసం
(కథానికలు)
రచన: ఎదిరే చెన్నకేశవులు
వెల: 2.00.
శ్రీ శాయి పబ్లికేషన్స్, హైద్రాబాద్.

* * *

భాగవత పాఠ పరిశోధనము
రచన: దీపాల పిచ్చయ్య శాస్త్రి.
వెల: రు. 6.50.
ప్రతులకు: ఆంధ్ర సారస్వత పరిషత్తు తిలక్ రోడ్డు: హైద్రాబాద్ - 1
సిటీ పబ్లిసింగ్ హౌస్
ప్రకాశ్ నగర్, నెల్లూరు - 2.

* * *

ఆంధ్రప్రదేశ్ జల విద్యుత్ ప్రాజెక్టులు
రచన: శ్రీ మాదల వీరభద్రరావు
వెల: 6 రూపాయలు
ప్రాప్తిస్థానం: 49 మెహదీపట్నం, హైద్రాబాద్ - 28

* * *

పిరదౌసి
రచన: శ్రీ దూబగుంట నారాయణరావు.
సి. ఎ. ఎల్. ఎల్. బి.
వెల: రు. 1.50
డిస్ట్రిబ్యూటర్స్: విజయరామ్ అండ్ కో కావలి.

THE HARIJAN Booklet No! by P L Subramanyam B E, A M I.E Special Grade Executive Engineer (Rtd) Ramachandrapuram East Godavary Dt. Price: 0 25 N P.

* * *

NEW METHOD DICTIONARY (ENGLISH - TELUGU) Price Rs 3/- Compiled by: Sri Lakshmi Narasimha Sarma M A, B Ed Publishers SRI SARASWATI BOOK DEPOT Educational Publishers CHARKAMAN :. HYDERABAD-2

* * *

బతుకమ్మ పండుకకు

— మందలరెడ్డి కృష్ణారెడ్డి.

హాస్యం

మురికి చేతులు .... మురికి చేతులతో బడికివచ్చిన ఒకబాలుణ్ణిచూసి ఎంతు లమ్మ ఇలా అంది - "ఒరే! ఈ మురికి చేతులతో బడికి రావడానికి నీకు సిగ్గులేదూ? నేనే అ అరు చేస్తే నువ్వేమంటావు:"

అక్కడ్రాసు ఒక క్షణం ఆలోచించి ఇలా అన్నాడు: "అలాంటప్పుడు నేను కొంచం లొక్కం ఉపయోగిస్తాను ఏమీ అనను.

* * *

నిజమైన బొమ్మ.... ఒక చిన్న పిల్ల పెద్దవాళ్లతోపాటు ఒక షావులోకి వెళ్ళింది తినికో ఆటబొమ్మ కావాలని అడిగింది.

షావువాడు ఒక బొమ్మను తీసి చూపించి "చూడమ్మా! ఈ బొమ్మ మాట్లాడుతుంది ఏడుస్తుంది నడుస్తుంది. పాలు తాగుతుంది. ఇది నీకు కావాలా?" అని అడిగాడు.

"వద్దు. మా దిన్ని చెల్లాయి ఈ పనులన్నీ చేస్తుంది నాకు నిజమైన బొమ్మ కావాలి" అంది.

* * *

గోళికాయలు .... ఇద్దరు కుర్రాళ్ళు కూర్చుని భోరున ఏడుస్తున్నారు

"ఎందుకురా ఏడుస్తున్నారు?" అని ప్రశ్నించా డొక దారినపోయే పెద్దమనిషి.

"నేనొక గోళికాయ మింగేశాను" అన్నా డొకడు.

"మరి నువ్వేందు కేడుస్తున్నావు?" అని రెండోవాణ్ణి అడిగాడా పెద్దమనిషి.

"అది నా గోళికాయ" అన్నాడు రెండోవాడు

వీచికలు

(కవితా సంకలనం)
వెల: ఒక రూపాయి
రచన: చక్రవర్తి. కృష్ణమూర్తి.
విశ్వనాథం: వెంకట్రావు
ప్రచురణ: యువభారతి
5. కింగ్స్‌వే. సికింద్రాబాద్

* * *

వెలుగులో వెలది
రచన: గంధం యాజ్ఞ వల్క్యశర్మ
వెల రు 2.00

* * *

ఇంతకీ నే నెవరు?
రచన: కపిల కాపతి
వెల రు 2 00

* * *

మనుషులు మనసులు
రచన: ఎవని నిర్మల ప్రభావతి
వెల: రు 2.00

* * *

పెళ్ళిచెయ్యకుండాచూడు
రచన: కొడవగంటి కుటుంబరావు కథలు
వెల: రు 2.00

పై ప్రచురణలన్నీ ఎమెస్కో పాకెట్ బుక్సురాసు: డిస్ట్రిబ్యూటర్స్. రాష్ట్రపతి రోడ్డు - సికింద్రాబాద్.

* * *

ప్రజాప్రియ
(పక్షపత్రిక)
6 పేజీలు. వెల: 15 పైసలు
ఎడిటర్:
శ్రీ కె ఎస్ ఎన్. ఎస్. శర్మ.
కొవ్వూరు: ఎత్తిపుగోదావరి జిల్లా.

వందనం — అభివందనం

వెల్లటూరి పూర్ణానందశర్మ.

ఇస్కస్ మహాసభ సమీక్ష

[3 వ పేజీ తరువాయి]

అనే విషయంపై గోష్ఠి జరిగింది. గోష్ఠిలో శ్రీయుతులు యల్. యస్. గుప్తా. శ్రీ రొమాన్కిన్, శ్రీ కాట్రగడ్డ గంగయ్యగార్లు పాల్గొన్నారు.

"కరంచుకూరి, గురజాడ, గోర్కీ, చిరకవుల్లోలపై సాహిత్య గోష్ఠి జరిగింది 48 మంది ఈ గోష్ఠికి హాజరైనారు శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీమతి డాక్టరు నిరీదేవా, శ్రీ పమీధర రామమోహనరావు. శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వీ. సూర్యనారాయణమూర్తి, శ్రీ రాంభట్ల కృష్ణమూర్తిగార్లు దర్శనలో పాల్గొన్నారు.

మహాసభ సందర్భమున ఏర్పాటు చేసిన ఈ రెండు గోష్ఠులు చాల జయప్రదమైనాయి

బహిరంగ సభలు

మహాసభ సందర్భమున ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు 80 వేలమందిగా ప్రజలు వచ్చారు. మొదటి రోజు బహిరంగసభ సోవియట్ ఆర్మీనియా జాతీయ దినోత్సవంగా జరుపబడింది. ప్రదేశ్ ఇస్కస్ ప్రతినిధివర్గంగా సోవియట్ ఆర్మీనియా సందర్శించి తిరిగివచ్చిన శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి, శ్రీ బావిలాల వీరభద్రరావుగార్లు సభలో ప్రసంగించడంతో ఈ మహాసభ ప్రత్యేకతను కూర్చుతుంది ఇదే సందర్భంలో ఇటీలర బల్గేరియా యుగజనోత్సవాలకు హాజరై తిరిగి వచ్చిన శ్రీ సబ్బారపు వెల్లారావు, మంగోలియా ఖ్యాతిని తిరిగి వచ్చిన, శ్రీ ఎ. వి. రమణయ్యగార్లు ఇద్దరూ రాజమండ్రి పౌరులు. ఈ మహాసభలో పాల్గొనుట మరొక ముఖ్యమైన విషయం

సాంస్కృతిక ప్రదర్శనలు

సాంస్కృతిక ప్రదర్శనలో కక్కిరాల సిద్దర్సు దేశభక్తి గేయం. గౌతమీ న్యాయామ కళాశాల వారి ఆసన ప్రదర్శనములు. మెయిల్ లిఫ్టింగ్, గరికిపాటి రాజారావు మెమోరియల్ అర్టు థియేటరువారి "రాజీవ" నాటిక. రణరంగ రాజుబాబు లలితా రాణుల రాధాకృష్ణల నృత్య ప్రదర్శనం, వైశ్య మహిళా సంఘంవారి పుత్తడి బొమ్మ పూర్ణమ్మ ప్రదర్శనలు. రిక్షా వాలా నృత్య నాటిక ప్రదర్శింప బడ్డాయి.

నిర్మాణము

భారత-సోవియట్ మహామైత్రిని పదిల పరచి, పటిష్టం చేయార్పిన మహత్తర ఆదర్శం మనముందు వున్నది లోపభూయిష్టమైన నిర్మాణంతో వున్న సంస్థలు, ఉన్నత ఆశయాలను సాధించలేవు. కాబట్టి మన ఇస్కస్‌ను నిర్మాణయుత శక్తిగా రూపొందించినప్పుడే, మనంఆశయం సాధించగలం. ఈ ఆశయం దృష్టిలో వుంచుకొని, మన శాఖల సంఖ్యను 50 నుండి 75 వరకు పెంచాలని మహాసభ నిర్ణయించింది. అంటే మన ఆశయాల్ని మరి 25 కేంద్రాలకు తీసుకొని వెళ్ళడమన్నమాట. మన శాఖలు సజీవ సాంస్కృతిక సంస్థలుగా వుండాలంటే ఏడాదిపొడుగునా ప్రతినెల నెలకు కనీసం ఒక్క సమావేశమో ఉత్సవమో జరపాలి. కేవలం ప్రాథమిక సభ్యుల సంఖ్యతో సంతృప్తి పడటమేకాక, రాష్ట్రం మొత్తం మీద 200 మంది జీవిత సభ్యులను చేర్పించాలని నిర్ణయించింది. 1969 మార్చి నాటికి 5 వేల రూపాయలు, 1969 సంవత్సరాంతానికి మరో రు. 5 వేల నిధిని ప్రోగు చెయ్యడం మన లక్ష్యంగా వుండాలని మహాసభ నిర్ణయించింది.

ఇస్కస్‌లో స్త్రీల విభాగం, రచయితల విభాగం మొ॥ ఏర్పాటు చేయాలి సోవియట్ దేశంలో స్త్రీలు వహించుచున్న పాత్రను, ఆంధ్ర మహిళలకు పరిచయం చేయాలి. అవకాశమున్న చోట్లల్లా ఈ శాఖలను పెంపొందించటకు కృషి చేయాలి. సోవియట్ రచయితలతో. ఆంధ్ర రచయితలు సన్నిహితులు కావడానికి. రచయితల వ్రతినిధి వర్గాలను మార్పిడిచేసుకోటానికి స్త్రీ విభాగం కృషిచేయాలి.

బహుళ సంఖ్యాక ప్రజలు పాల్గొనేందుకు అనువుగా. చర్చలను ప్రోత్సహించే విధంగా రకరకాల కార్యకలాపాలను (ఉదా॥ వక్తృత్వ, వ్యాసరచనా పోటీలు, క్విజ్ కార్యక్రమాలు, సదస్సులు, గోష్ఠులు, ప్రశ్నోత్తర వేదికలు) నిర్వహించాలి.

రాష్ట్ర సమితి కార్యకలాపాల నిర్వహణకుగాను వార్షిక బడ్జెట్ తయారు చేసుకుని. ఆ మేరకు అవసరమైన నిధులను (నెలవారీ చందాలుగాను, బెనిఫిట్ ప్రదర్శనాలు వగైరాలద్వారానూ) సమకూర్చుకోవాలి.

6. ఇస్కస్‌శాఖల కార్యకలాపాల అనుభవాలను ఎప్పటికప్పుడు బదలాయించుకొనేందుకుగాను ఇస్కస్ బులెటిన్‌ను ఉపయోగించుకోవాలి ప్రతి ప్రాథమికశాఖ కనీసం ఒక్క కాపీనైనా తెప్పించుకునేలా చూడాలి.

7. రాష్ట్రస్థాయిలో యీ క్రిందినంశాలను రచయితలసంఘాలు, డాక్టర్లు లాయర్లు తదితరవేదికలపై సంబంధించిన సంస్థలు కార్మికసంఘాలు, రైతుసంఘాలు వ్యవసాయ కార్మికసంఘాలు విద్యార్థి యువజన సంఘాలు, స్త్రీసంఘాలు. ఇస్కస్‌కు అనుబంధ సంఘాలుగా జేర్చుకోటానికి కృషి చెయ్యాలి.

కార్యక్రమాల ఉత్సవాలు

చరిత్ర

1969 సంవత్సరంలో ఆంధ్రదేశమంతటా మన ఇస్కస్ శాఖలు ఈ క్రింది కార్యక్రమాలను ఉత్సవాలను జరిపేందుకు కృషిచేయాలి. దీనికి తోడు ఆయా ప్రాథమిక శాఖలు తమ తమ ప్రాంతీయ పరిస్థితులను బట్టి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించవచ్చును భారత రిపబ్లిక్ దినోత్సవం, భారత సోవియట్ సహకార దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఇస్కస్ స్థాపన దినోత్సవం అంతరిక్ష యాత్రికుల దినోత్సవం, లెనిన్ జయంతి, బారిగా జన్మదినోత్సవం, అంతర్జాతీయ బాలల దినోత్సవం, భారత స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి, అక్టోబరు విప్లవోత్సవం

తెలియజేయాలి. రిపోర్టులు వియత్నాం కేంద్రకార్యాలయానికి పంపించాలి.

ప్రదేశ్ ఆఫీసు ప్రత్యేక ప్రదేశములోనికి మార్చువరకు ఉత్తర ప్రత్యుత్తరాలు యీ క్రింది చిరునామాకు పంపాలి.

C/o స్టూడెంట్స్ అకాడమి.
గోపాలరెడ్డిరోడ్డు, విజయవాడ-2

సభలు - సమావేశాలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం డిసెంబరు 10 వ తేదీ సాయంకాలం 3 గంటల నుండి 11 వ తేదీ సాయంకాలం వరకు విజయవాడ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

10 వ తేదీ పుదయం 10 గంటలకు అర్గనైజేషన్ సబ్ కమిటీ సమావేశం జరుగుతుంది.

నిరుద్యోగ సమస్యపై చర్చా వేదిక స్థలాభావంచే ఈ వారం ప్రచురించ లేకపోయాం. వచ్చే వారం కొనసాగించగలం.



ఉత్తమ చికిత్స ఏ కారణముల చేత నయినా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15, పైసల స్టాంపుతో మమ్ములను స